● సంక్షిప్తం..

● జైనూర్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం సాయి దీపా స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సీఐ రమేష్ మాట్లాడుతూ జైనూరు పీహెచ్‌సీలో దీపా ఫైండే షన్ చైర్మన్ నాగరగోజే అశోక్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌రావ్, ఎస్సై సాగర్ తదితరులు పాల్గొన్నారు.

● సిర్పూర్(యు) : స్వామి వివేకానందుడి ఆశయాలు యువతకు ఆదర్శమని ఆసరా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జాదవ్ శ్రావణ్ అన్నారు. మండల కేంద్రం లోని కేజీబీవీలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

● వాంకిడి: ఏఎస్పీ చిత్తరంజన్‌ను వాంకిడి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జేతావన్ బుద్ధ విహార్ నుంచి నిర్వహిస్తున్న 2కే రన్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

● ఆసిఫాబాద్: బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించే పోటీలకు ఏర్పాట్లు చేయాలని మాజీ ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల క్రీడామైదానాన్ని శనివారం పరిశీలించారు.

● ఆసిఫాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 16న నిర్వహించే పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దక్షిణ మధ్య క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ కోరారు. పాఠశాల ఆవరణలో శనివారం ఆయన మాట్లాడారు.

● కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మున్సిపాల్టీ కాంప్లెక్సులో ఇందిర శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటిన్‌ను ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రారంభించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిద్‌సుల్తానా, కమిషనర్ అంజయ్యతో పాటు ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● బెజ్జూరు: పదో తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యా యులు కృషి చేయాలని ఏసీఎంవో ఉద్ధవ్ అన్నారు. సలుగుపల్లి, కుంటలమానేపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు.

● సిర్పూర్(టి): బాలలను పనిలో పెట్టుకుంటే 6 నుంచి 8 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తామని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ ప్రవీణ్‌కుమార్, లైజన్ ఆఫీసర్ రాజయ్య అన్నారు. మండలంలోని దుకాణాలను శనివారం తనిఖీ చేశారు.

నిధులు రాక.. అల్పాహారం లేక..

పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు(స్టడీ అవర్స్) నిర్వహిస్తు న్నా, అల్పాహారం అందించడం లేదు. దీంతో విద్యార్థులు ఖాళీ కడుపుతోనే క్లాసులు వినాల్సిన పరిస్థి తి నెలకొంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు నీరసించిపోతూ చదువుపై దృష్టి సారించలేక పోతున్నారని చెబుతున్నారు.


ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

ఆసిఫాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనే లక్ష్యంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం గంట చొప్పున అదనంగా తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు ఉదయం ఇంటి కాలీ కడుపుతో తరగతులకు హాజరయ్యే విద్యార్థులు మధ్యాహ్న భోజనం వరకు వేచి ఉండాల్సి వస్తోంది. ప్రభుత్వం ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు నిధులు మంజూరు చేయలేదు.

● జిల్లాలో 157 పాఠశాలలు..

జిల్లాలో 157 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలోని అన్ని యజమాన్యాలకు సం బంధించిన పాఠశాలల్లో 6,421 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. పదో తరగతి చదువు తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 58 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులకు హాజరేయ్యే

● ఉదయం 7 గంటలకే..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు ఉయదం 7 గంటలకే ప్రత్యేక తరగతులకు హాజరు కావాల్సి వస్తోంది. మెరుగైన మార్కులు సాధిం చేందుకు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4.15 నుంచి 5.15 గంటల వరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. దీని కోసం విద్యార్థులు ఉదయం 7 గంటలకే ఇంటి నుంచి పాఠశాలకు బయలుదేరాల్సి వస్తోంది. అప్పటికీ ఇంటి వద్ద అన్నం కూడా తయారు కాదు. దీంతో స్నానం చేసి తయారై ఖాళీ కడుపుతో బడికి వస్తున్నారు. అప్పటి నుంచి మధ్యా హ్నం ఒంటి గంటల వరకు భోజనం కోసం ఎదురు చూడాల్సిందే. తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వెళ్లి ఎమైనా తినాల్సి ఉంటుంది.

- ఖాళీ కడుపుతోనే ప్రత్యేక తరగతులకు పదో తరగతి విద్యార్థులు
- ఉదయం 7 గంటలకే పాఠశాలకు
- మధ్యాహ్న భోజనం వరకు ఎదరుచూపు
- పట్టించుకోని సర్కార్

విద్యార్థులకు అల్పాహారం కోసం గతంలో నిధులు మం జూరయ్యేవి. కానీ ఈ ఏడాది ప్రభుత్వం స్నాక్స్ కోసం నిధులు కేటాయించక పోవడంతో విద్యార్థులు ఆకలి తోనే ప్రత్యేక తరగతులకు హాజరు కావాల్సి వస్తుంది.

● గత ప్రభుత్వం..

సర్కారు బడుల్లో గత ప్రభుత్వం చేపట్టిన అల్పా హార పథకం అటకెక్కింది. బీఆర్ఎస్ సర్కార్ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి అల్పాహార పథకం (చీఫ్ మినిస్టర్స్ బ్రేక్ ఫాస్ట్ స్కీమ్) ను అమలు చేసింది. ఒకటి నుంచి పదో చదువుతు న్న విద్యార్థులకు తరగతులు ప్రారంభంకంటే అర గంట ముందు అందించే వారు. ఈ పథకం 2024 ఏప్రిల్ వరకు కొనసాగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బం దులకు గురవుతన్నారు. పదో తరగతి పరీక్షల కోసం విద్యార్థులు అల్పాహారం అందక ఖాళీ కడుపతోనే తరగతులకు హాజరు కావాల్సి వస్తుంది. ప్రభుత్వం అల్పా హారం కోసం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదు. దీంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వచ్చి తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్నారు.

నిధులు మంజూరు చేయాలి..

- చిరంజీవి, విద్యార్థి సంఘం నాయకుడు



పదో తరగతి ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు ప్రభుత్వం వెంట నే నిధులు మంజూరు చేయాలి. విద్యార్థులు పస్తుల తోనే ప్రత్యేక తరగతులకు హాజరవుతూ ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం మాదిరిగా నిధులు మం జూరు చేయాలి. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు

● ముస్తాబయిన పరేడ్ గ్రౌండ్


గణతంత్ర వేడుకలకు ముస్తాబు అవుతున్న పరేడ్ గ్రౌండ్

ఆసిఫాబాద్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్‌లో ఆదివారం నిర్వహించే 76వ గణతంత్ర వేడుకలకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ మేరకు గణతంత్ర వేడుకలు నిర్వహించే ఏఆర్ హెడ్ క్వార్టర్‌లోని పరేడ్ గ్రౌండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన విభాగాలు తమ తమ శాఖల అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన శకటాలను తీర్చిదిద్దే పనిలో ఉన్నారు. అదే విధంగా గణతంత్ర వేడుకల్లో తనదైన ముద్రవేసే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం తన బలగాలతో గత మూడు రోజులుగా కవాతు రిహార్సల్స్ చేస్తున్నారు. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఏఎస్పీ ప్రభాకర్‌రావు బలగాలకు కవాతు సందర్భంగా అనుసరించాల్సిన విధి విధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. అదే విధంగా గణ తంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించనుండడంతో పరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

● కార్యక్రమాలివే..

గణతంత్ర వేడుకలను పురష్కరించుకొని ఏఆర్ హెడ్ క్వార్టర్‌లో పలు కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 9:05 నుంచి 9:10 వరకు కలెక్టర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. 9:10 నుంచి 9:20 వరకు మార్చ్ పరేడ్, 9:20 నుంచి 9:35 వరకు కలెక్టర్ సందేశం వినిపిస్తారు. 9:35 నుంచి 9:45 వరకు శకటాల ప్రదర్శన ఉంటుంది. 9:45 నుంచి 10:10 వరకు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. 10:10 నుంచి 10:50 వరకు ప్రశంసా పత్రాల ప్రదానం చేయనున్నారు. 10:50 నుంచి స్టాల్స్ సందర్శన నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:00 గంటలకు కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

● స్టాల్స్ ఏర్పాటు..

గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లాలోని ప్రధాన ప్రభుత్వ విభాగాలైన అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన, విద్యాశాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి పారుదల శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పలు శాఖలకు చెందిన శకటాలు తమ తమ ప్రగతిని ప్రతిబింబించేలా పరేడ్ గ్రౌండ్స్‌లో బారులు తీరనున్నాయి.

● ఏర్పాట్ల పరిశీలన..

పరేడ్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులకు, సిబ్బంది పలు సూచనలు చేశారు. . గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కమాండర్‌గా ఆర్ఐ పెద్దయ్య, పోలీసు వివిధ విభాగాల నుంచి మొత్తం ఆరు ప్లటూన్స్ పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్‌రావు, ఎస్సై సీఐ రాణా ప్రతాప్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ అంజన్న పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

● జల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ నైనాల గోవర్ధన్

కౌటాల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహితను నట్టేట ముంచి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, దీనికి బాధ్యులైన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావును అరెస్టు చేయాలని తెలంగాణ జల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ నైనాల గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం వామపక్ష రాజకీయ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 2008లో ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారని చెప్పారు. తెలంగాణ ఏర్పాట్లు అయినా తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం కాసుల కోసం ప్రాణహితను ఖూనీ చేసి కాళేశ్వరం లక్ష కోట్లతో నిర్మించారని అన్నారు. ప్రజాధానాన్ని లూటీ చేశారని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కేవలం కేసీఆర్ కుటుంబం, ఎల్అండ్‌టీ మెగా సంస్థలు మాత్రమే బాగు పడ్డాయని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు వెంటనే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సునీల్, సీపీఐ నాయకులు శంకర్, చాంద్‌పాషా, జైపాల్, లాల్‌కుమార్, శ్రీనివాస్, పోచన్న, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకుందాం

● అదనపు కలెక్టర్ దీపక్ తివారి


ఆసిఫాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఆసిఫాబాద్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఓటు హక్కును వినియోగించుకుందాం, ఆదర్శవంతమైన ప్రజాస్వామిక వ్యవస్థ కోసం మనవంతు పాత్ర పోషిద్దామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యాక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, స్వీప్ నోడల్ అధికారి దత్తారాం, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్, (ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటరు దినోత్సవంను పురస్కరించుకుని కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణ నుంచి 2కే రన్‌ను అదపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లాలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, తహసీల్దార్ రోహిత్, కలెక్టర్ ఏవో మధుకర్, ఉద్యోగులు, అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కు వజ్రాయుధమని తహసీల్దార్ రియాజ్ అలీ న్నారు. మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో శివచరణ్ కుమార్, ఏఎస్ఐ పోషెట్టి, గిర్దావార్ మాజీద్, పీఏసీఎస్ చైర్మన్ జాబిరె పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్, ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ చంద్రయ్య పాల్గొన్నారు.

సిర్పూర్(యు),(ఆంధ్రజ్యోతి): మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిం చారు. ఆయా కార్యాక్రమాల్లో జైనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావ్, మాజీ ఎంపీపీ ఆత్రం భగ్వంత్‌రావ్, ఎంపీడీవో క్రిష్టారావ్, తహసీల్దార్ ఉదయ్‌కుమార్, ఎస్సై రామకృష్ణారావ్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌కుమార్ ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ప్రకాష్, గిర్దావర్ ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): రెబ్బెనలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భీమ్లానాయక్ ఎంఈవో సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి శివాజీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్ ఎంపీవో సుధాకర్ రెడ్డి, ఎంఈవో జయరాజు పాల్గొన్నారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన వీధుల మీదుగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత ఎంఆర్ఐ శృతి, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఓటరు దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

పెంచికలపేట,(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో కలిసి చెడ్వాయి, పెంచికలేపట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు ఎంపీవో ఆల్బర్ట్, ఎంఈవో రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ మష్కూర్ అలీ, ఎస్సై మధుకర్, ఎంఈవో హనుమంతు, ఎంఆర్ఐ దేవేందర్, హెచ్ఎం నారాయణసింగ్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆడ బీర్షావ్ సీఐ రమేష్, ఎస్సై సాగర్, ఆర్ఐ వాగ్మారె సుధాకర్, ఎంఈవో మధుకర్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.


సిర్పూర్(టి)లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


2కే రన్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి


చింతలమానేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


కౌటాలలో..

క్రైం కార్నర్

చోరీ కేసులో ఒకరి అరెస్టు

కాసిపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధర్మా రావుపేటలో ఈ నెల 19న జరిగిన దొంగతనం కేసులో నిందితుడు మేకల శశికుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. శనివారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వివరాలను వెల్లడించారు. ధర్మారావుపేటకు చెందిన గోపు శంకరమ్మ ఇంట్లో ఈ నెల 19న నాలుగు తులాల బంగారు ఆభరణాలు చోరీ జరిగింది. బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం కొండాపూర్ యాప వద్దఅనుమానాస్పదంగా తిరుగుతున్న శశికుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద కొంత బంగారం, నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడు సొంత అమ్మమ్మ ఇంట్లోనే దొంగతనం చేయడం కొసమెరుపు. సమావేశంలో పోలీసులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితుల అరెస్టు



మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్

జైపూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 23న రాత్రి ఆవిడపు రాజయ్య అనే ఆటో డ్రైవర్‌ను హత్యచేసిన నిందితులను అరెస్ట్ చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం జైపూర్‌లోని ఏసీపీ కార్యాలయంలో శ్రీరాంపూర్ ఇన్‌చార్జి సీఐ రవీందర్, ఎస్ఐ శ్రీధర్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జైపూర్ మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన ఆవిడపు రాజయ్య ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాజయ్యకు భార్య భాగ్య, కొడుకు సాయిసిద్దార్థ, కూతురు యోగిత ఉన్నారు. రాజయ్య కొంత కాలం నుంచి వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్యతో నిత్యం గొడవ పడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం రాజయ్య భార్యతో గొడవ పడి, కొడుకుపై కూడా దాడి చేయడంతో నస్పూర్‌లో ఉంటున్న తన అన్నయ్య ఇంటికి భాగ్య, తన కొడుకును తీసుకుని వెళ్లిపోయింది. తండ్రి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో తండ్రిని చంపాలని కొడుకు అనుకున్నాడు. ఈ నెల 23న రాత్రి తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఇందారంలో ఉంటున్న తన తండ్రి వద్దకు వచ్చి కొడుకు గొడవ పడ్డాడు. స్నేహితులతో కలిసి తండ్రి రాజయ్య గొంతు కోసి హత్యచేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. హత్యకు సహకరించిన ఇద్దరు స్నేహితులు పరారీలో ఉండగా శనివారం తెల్లవారుజామున ఐకే 1ఏ గని మూల మలుపు వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొ న్నారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, పారిపోవడానికి వాడిన మృతుడి ఆటో, మోటార్ సైకిల్, నిందితుల సెల్‌ఫోన్‌లు, దుస్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరిని బాలనేరస్తుల కర్మాగా రానికి, జలంపల్లి సందీప్‌ను కోర్టులో హాజరు పర్చనున్నట్లు చెప్పారు. ఎస్ఐ శ్రీధర్, హెడ్ కానిస్టేబుళ్లు మల్లయ్య, ప్రసాద్, పోలీ సులు సదానందం, బాబు, సత్యనారాయణ, మజీద్, మల్లికార్జునను ఏసీపీ అభినందించారు.

దీపం కింద పడి ఇల్లు దగ్ధం

జన్నారం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బాదంపల్లి పంచాయతీ పరిధిలోని బిస్సేటగూడెంలోని జాడి సురేష్ పెంకుటిల్లు దీపం కింద పడి మంటలు అంటుకుని కాలిపోయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం దేవుని చిత్రపటాలకు పూజలు చేసి బయటకు వెళ్లగా దీపం కింద పడి మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగలు రావడంతో స్థానికులు సమాచారం అందించడంతో ఇంటికి వచ్చి చూడగా ఇల్లు కాలిపోతుందన్నారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో జన్నారం సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు. అప్పటికే పూర్తి స్థాయిలో ఎలక్ట్రానిక్ వస్తువులు , ఫర్నీచర్ , తదితర వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ. 6 లక్షల ఆస్తినష్టం జరిగింది. సంఘటన స్థలాన్ని తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి,ఆర్ఐ భానుచందర్ పరిశీలించారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఎనిమిది మందికి శిక్ష

శ్రీరాంపూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఎనిమిది మందికి శిక్ష పడినట్లు శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఇటీవల మద్యం తాగి వాహనాలు నడిపి ఎనిమిది మంది పట్టుబడ్డారు. వారిని మంచిర్యాల స్పెషల్ జెఎఫ్‌సీఎం(ఎక్సైజ్) కోర్టులో హాజరుపర్చగా, సివిల్ జడ్జి ఉపనిషద్వని రెండు రోజుల శిక్ష విధించారు. వీరంతా రెండు రోజుల పాటు మంచిర్యాల సినిమా వాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేయనున్నారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని ఎస్ఐ కోరారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్



వాంకిడిలోని బస్టాండ్

- 30 ఏళ్లుగా వినియోగంలోకి రాని వైనం
- పట్టించుకోని అధికారులు

వాంకిడి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో లక్షలు ఖర్చులు చేసి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగానే పడిఉంది. బస్టాండులోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం వాంకిడి మండల కేంద్రంలో నిర్మించిన ప్రయాణప్రాంగణం కూడా అదే కోవలోకి వస్తుంది. ప్రయాణికుల సౌకర్యార్థం 1995లో రూ. 4లక్షలతో అధికారులు ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించారు. బస్సులు ఆగే స్థలంలో ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించకుండా మండల కేంద్రానికి అర కిలోమీటరు దూరంలో నిర్మించారు. ప్రయాణ ప్రాంగణం ఊరికి దూరంగా ఉండడంతో ప్రయాణికులు అక్కడికి వెళ్లడం లేదు. దీంతో ప్రయాణప్రాంగణం నిరుపయోగంగా మారింది. ప్రయాణికులకు అవసమున్న చోట ప్రయాణప్రాంగణం నిర్మించక పోవడంతో ప్రస్తుతం ప్రాంగణం యాచకులకు నిలయంగా మారింది. ప్రస్తుతం మహారాష్ట్ర సరిహద్దులోని గోయేగాం నుంచి మంచిర్యాల వరకు నాలుగు వరసల రహదారి నిర్మాణం పూర్తయింది. జాతీయ రహదారికి ఆనుకుని బస్టాండ్ ఉంది. ప్రతీ బస్సు బస్టాండ్‌కు వెళ్లి ఇతర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేయాల్సి ఉంది. కాగా అధికారులు మాత్రం ఆర్టీసీ బస్సులను బస్టాండ్‌లో నిలుపడం లేదు. దీంతో ప్రయాణికులు జాతీయ రహదారిపైనే బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోక పోవడంతో 30 ఏళ్ల నుంచి ఈ ప్రయాణ ప్రాంగణం యాచకులకు నిలయంగా తయారైంది.

ప్రయాణికుల పాట్లు

మండల కేంద్రంలోని ప్రయాణప్రాంగణం ఉపయోగంలో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడల్సి వస్తోంది. మండల కేంద్రం నుంచి నిత్యం వందలాది మంది ఆసిఫాబాద్, మంచిర్యాల, కాగజ్‌నగర్, కరీంనగర్, మహారాష్ట్రలోని రాజుర, బాల్లార్షా, చంద్రపూర్ పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం జాతీయ రహదారిపైనే బస్సులను నిలిపివేస్తున్నారు. దీంతో వర్షాకాలం, ఎండకాలంలో ప్రయాణికులు ఇబ్బంది లు పడాల్సి వస్తుంది. ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిర్మించిన షెల్టర్ చిన్నగా ఉండడంతో అందులో ఎక్కువ మంది ప్రయాణికులు ఉండడానికి ఇబ్బందిగా ఉంది. దీంతో బస్సులకోసం చెట్లకింద, దుకాణాలు, హోటళ్లవద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

ఆదాయంపై చూపుతున్న శ్రద్ధ..

ఆర్టీసీ అధికారులు ఆదాయంపై చూపుతున్న శ్రద్ధ సౌకర్యాలకల్పనపై చూపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రయాణ ప్రాంగణానికి ఇంతవరకు ఉపయోగంలోకి తీసుకురాలేదంటే ప్రయాణప్రాంగణాలపై ఆర్టీసీ అధికారుల శ్రద్ధ ఏలా ఉందో ఊహించుకోవచ్చు. ప్రయాణప్రాంగణాల ఏర్పాటు, తాగునీరు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు ఇలా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. దీని కోసం ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుల్లో అదనంగా ఒక శాతం సెస్సు రూపేణ వసూలు చేసిన ఆదాయాన్ని సౌకర్యాల ఏర్పాటుకు వెచ్చించాల్సి ఉంటుంది. కానీ ఏళ్ల గడుస్తున్నా ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణప్రాంగాణాన్ని విని యోగంలోకి తీసుకురావాలని, అక్కడ సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి..
అజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ, వాంకిడి



మండల కేంద్రంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. 30 ఏళ్లుగా ఈ బస్టాండ్‌లో బస్సులు నిలుపడం లేదు. నిరుపయోగంగా మారడంతో యాచకులకు నీలయం గా మారింది. ప్రస్తుతం బస్సులను రోడ్డుపై నిలిపి వేస్తున్నారు. వేసవికాలంలో, వర్షాకాలంలో హోటళ్ల, షెడ్లు, కిరాణాదుకాణాలు, చెట్ల కింద బస్సుల కోసం వేచి ఉంటున్నారు.

రేషన్ బియ్యం తరలించకుండా చర్యలు

- విజయ్, కెరమెరి ఎస్సై



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: రేషన్ బియ్యం అక్రమంగా తరలించకుండా తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎస్సై: మండలంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలించకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. గత నెలలో రెండు కేసులు నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో గుట్కా యథేచ్ఛగా విక్రయస్తున్నారు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై :. నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. గతంలో కేసులు నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి: చోరీల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: చోరీల నియంత్రణకు దుకాణాలలో సీసీ కెమెరాలు పెట్టించాం. కొత్త వ్యక్తులు, కొత్త వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వారసంతలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎస్సై: వారసంత జరిగే ఆదవారం మార్కెట్ ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పా టు చేశాం. ఆటోలు, ద్విచక్ర వాహనాల కోసం రెండు పార్కింగ్ స్థలాలు గుర్తించాం.

- కెరమెరి, (ఆంధ్రజ్యోతి)

స్వచ్ఛంద సంస్థ పోస్టర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బాలరక్షణ భవన్ కార్యాలయంలో శనివారం షూర్ స్వచ్ఛంద సంస్థ పోస్టర్లను జిల్లా బాలల సంరక్షణాధికారి మహేష్ చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా చేయడంలో ఎన్జీవోల పాత్ర స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని ఆయన తెలిపారు.

రాజ్యాంగాన్ని గౌరవించాలి



కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్

కాగజ్‌నగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో సంవిదాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపు మేరకు పట్టణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వాహించామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివకుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల విశ్వేశ్వర్ రావు, చనక్యపురి గణపతి, ముత్తు ఆశోక్, జిల్లా కోశాధికారి అరుణ్ లోయా, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా, పట్టణ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు పారేపల్లి రాణి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, కిరణ్ బేడి, బానక్క, నాయకులు కొప్పుల శంకర్, పుల్ల ఆశోక్, పిరిసింగుల తిరుపతి, కొండ్ర మనోహర్ గౌడ్, చేరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్, (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మాజీ ఎంపీపీ మల్లికార్జున్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు శనివారం సంవిదన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుద్ధి చేసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు జయరాజు, పెంటయ్య, జాన్, నితిన్, నిఖిల్, శివయ్య, అజయ్, కిరణ్, రాకేష్, చంద్ర, ఆదిత్య, అభిలాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండల గోలేటిలో బీజేపీ ఆధ్వర్యంలో సంవిదాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి కేసరి అంజనేయులు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.కృష్ణకుమారి, జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బం చక్రపాణి, మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు, నాయకులు గోలేం తిరుపతి, నవీన్‌గౌడ్, ఎర్ర రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

ఆసిఫాబాద్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులకు అందేలా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయం నుంచి ఇతర ఉన్నతాధికారులతో కలిసి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అర్హులైన వారికి అందజేసేందుకు ఒక మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయాలని తెలిపారు. ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం రోజున లాంఛనంగా పథకాలను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. షామియానాలు, వేదిక అలంకరణ, మైక్, కుర్చీ లు, స్క్రీన్, తాగునీరు ఇతర ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు, మండల అధికారుల సమన్వ యంతో పని చేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాలకు సంబంధించి మంజూరు పత్రాలను అందజేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ వెంకటేష్‌ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పథకాల అమలులో భాగంగా జిల్లాలోని మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి ఈ నెల 26న మధ్యాహ్నం 1 గంటలకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు మం జూరు పత్రాలు అందజేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసు కోవాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వినోద్‌కుమార్, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు సన్మానం

కాగజ్‌నగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపల్ పాలవర్గాన్ని శనివారం మున్సిపల్ సర్వసభ్య సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ సన్మానించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆదివారం మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియనుండడంతో సన్మానించామని చెప్పారు. ఛైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు.



మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మోపెడ్‌పై రాంగ్ రూట్‌లో వెళ్తుండగా కారు ఢీకొట్టిన ప్రమాదంలో శనివారం ఓ వ్యక్తి తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఆసిఫాబాద్ సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ చెక్ పోస్టు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాగజ్‌నగర్ మండలం వంజిరి నందిగూడకు చెందిన గర్లె మొండయ్య(48) మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున్న ఆదే గ్రామానికి చెందిన మంతెన ప్రభాకర్ అనే వ్యక్తికి గాయాలు అయ్యాయి. మొండయ్య, ప్రభాకర్‌లు మోపెడ్(ఏపీ01ఏడీ 4863)పై రాంగ్‌రూట్‌లో వెళ్తుండగా పొర్తెట్టి ప్రేంకుమార్ అనే వ్యక్తి బూర్గుడ నుంచి వాంకిడి వైపు కారు(టీఎస్ 13 ఈవీ 2503)లో వెళ్తూ ఢీకొట్టాడు. మొండయ్యకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. ప్రభాకర్ కు గాయాలు కావడంతో పభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈసుగాంలో నాటు సారా స్థావరాలపై దాడులు

కాగజ్‌నగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం ఈసుగాంలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ రవి ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. సీఐ రవి మాట్లాడుతూ ఈసుగాంలో దాడులు నిర్వహించామని చెప్పారు. 60 కిలోల బెల్లం, 5 కిలోల స్పటికాన్ని స్వాధీన పర్చుకున్నామని తెలిపారు. దాడుల్లో ఎస్సైలు లోభానంద్, ఐ సురేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

క్రిటికల్ మైనింగ్ రంగంలోకి సింగరేణి



మాట్లాడుతున్న సీఎండీ ఎన్ బలరాం

శ్రీరాంపూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ క్రిటికల్ మైనింగ్ రంగంలోకి ప్రవేశించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అన్నారు. సింగరేణి భవన్‌లో శనివారం హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్ ఐఐటీతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. నూతన టెక్నాలజీపై సింగరేణి అధికారు లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నా రు. ఎస్‌టీపీపీ ప్లాంటు నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్‌లోనూ అరుదైన ఖనిజాలు ఉన్నట్లు పరిశోధనలో తేలిందన్నారు. వీటిని వాణిజ్యపరంగా వినియో గించుకునేందుకు సాధ్యాసాధ్యా లను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ, భవిష్యత్తులో సింగరేణిని బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా క్రిటికల్ మైనింగ్‌లో దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దుతామ ని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్లు డి. సత్యనారాయణరావు, జి. వెంకటే శ్వర్‌రెడ్డి, సింగరేణి భవన్ నుంచి జీఎం (కోఆర్డినేషన్) ఎస్‌డీఎం సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, నిపుణుడు సందీప్ హోమిల్టన్, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్లు నరసింహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ అశోక్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

- **రాజ్యాంగమే బలం**

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాం గమే మన బలమని, రాజ్యాంగం రచించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికి స్ఫూర్తి అని సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారంసందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగం పుస్తకాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనే దీన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చాలా మంది పనుల నిమిత్తం సింగరేణి భవన్‌కు వస్తున్న దృష్ట్యా దీన్ని ఏర్పాటు చేశామన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగం గురించి అందరు తెలుసుకోవాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ఫలితంగానే దేశంలో ప్రగతిలో ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇప్పటికే సింగరేణిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు సుభాని, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

మందమర్రిటౌన్/రెబ్బెన జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి పాఠశాల మైదానంలో ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శనివారం జీఎం దేవేందర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు. బెల్లంపల్లి ఏరియాలో ఆదివారం నిర్వహిం చే గణతంత్ర వేడుకల ఏర్పాట్లను శనివారం సింగరేణి ఏరియా జీఎం శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనల చేశారు.


మందమర్రిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జీఎం దేవేందర్

ఉత్తమ కార్మికులకు సన్మానం

కాసిపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కాసిపేట 2వ గనిలో ఉత్పత్తి పెంపొందించడానికి కృషి చేసిన 9 మంది ఉత్తమ కార్మికులను గని మేనేజర్ లక్ష్మీనారాయణ శనివారం గనిపై ఘనంగా సన్మానించారు. కార్మికులు అజయ్, ఓదెలు, శంకర్, భాస్కర్, మహేష్, లక్ష్మీనారాయణ, సదానందం, సుమన్, మొగిలిలను సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

జైపూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకు ని ఎస్టీపీపీ నుంచి నలుగురిని ఉత్తమ ఉద్యోగులు ఎంపిక చేశారని ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్‌రావు అన్నారు. ఉత్తమ అధికారిగా కె అరుణ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అజ్మీర మోహన్ ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికయ్యారు. వీరిద్దరు కొత్తగూడెంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎండీ బలరాం చేతులమీదుగా సన్మానం పొందుతారన్నారు. ఎస్టీపీపీలో నిర్వహించే వేడుకల్లో ఎస్ రాజమణి (సీనియర్ స్టాఫ్‌నర్సు) కె. వెంకటస్వామి (జూనియర్ అసిస్టెంట్)ని సన్మానిస్తారని తెలిపారు.

ఉత్తమ కార్మికులు..

రెబ్బెన, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియాలో ఉత్పత్తి సాధన, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల, కార్మికులను ఎంపిక చేసినట్టు ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. ఉత్తమ సింగరేణి అధికారిగా ఖైరిగూడ ప్రాజెక్టు ఇంజనీర్ బి.వీరన్న, అలాగే ఖైరిగూడకు చెందిన వెల్డర్ ఎ.సుధాకర్, ఏపీ ఆపరేటర్ డి.సదయ్య, జనరల్ మజ్దూర్ ధనక్ష్మిలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

'గ్లోబస్ కంపెనీ బెదిరింపులు మానుకోవాలి'

జైపూర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న గ్లోబస్ కంపెనీ కాంట్రాక్టు కార్మికులను వేధింపులకు గురి చేస్తుందని , వేధింపులు మానుకోవాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య అన్నారు. జైపూర్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18న టోకెన్ సమ్మెలో పాల్గొన్న కార్మికులకు బెదిరింపు లెటర్లు జారీ చేశారని చెప్పారు. లెటర్లు తీసుకోవడానికి నిరాకరించిన కార్మికుల ఇళ్ల వద్ద పడేసి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. చట్ట ప్రకారం చేపట్టిన సమ్మె విజయవంతమైనందున జీర్ణించుకోలని గ్లోబస్ కంపెనీ కాంట్రాక్టుకార్మికులకుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తుందన్నారు. ఇలాంటి పద్ధతులు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులకు హెచ్ఎంఎస్ అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు దుర్గం లక్ష్మణ్, నామాల శ్రీనివాస్, నోముల బాలయ్య పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ సభలు..

(5వ పేజీ తరువాయి)

ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని అక్కడ సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఆ గ్రామానికి సంబంధించిన లబ్ధి దారులకు మొదట సంక్షేమ పథకాలు అమలు చేయనున్నారు. ఈ క్రమంలో మిగతా గ్రామాలు, వార్డుల్లో వచ్చిన దరఖాస్తుల పరిశీలన జరుపుతారు. వాటి లబ్ధిదారులను ఎంపిక చేసి అంచెలంచెలుగా పథకాలు అమలు చేస్తారు. పథకాలను అమలును పూర్తిస్థాయిలో మార్చి నాటికల్లా పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం ప్ర కటించారు. పథకాల అమలును సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.

60వేల పైచిలుకు దరఖాస్తులు..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న వివిధ సంక్షేమ పథకాల కోసం జిల్లాలోని ప్రజల నుంచి మొత్తం 66,657 దరఖాస్తులు అందాయి. కొత్త దరఖాస్తుల స్వీకరణతోపాటు గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారుల జాబితా విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రజాపాలన సభలను నిర్వహించింది. అందులో భాగంగా గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల వారీగా ఈ నెల 21 నుంచి 24 వరకు సభలు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో మొత్తం 311 గ్రామ పంచాయతీలు ఉండగా, ఏడు మున్సిపాలిటీలైన మంచిర్యాల, నస్పూర్, చెన్నూర్, లక్సెట్టిపేట, క్యాతనపల్లి, మందమర్రి, బెల్లంపల్లి పరిధిలో మొత్తం 155 వార్డులు ఉన్నాయి.

సులభ్ కాంప్లెక్స్ కార్మికుల ఆందోళన

మందమర్రిటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో శనివారం సులభ్ కాంప్లెక్స్ కార్మికులు ఐఎఫ్‌టీయూ అనుబంధ సింగరేణి సులభ్ వర్కర్స్‌యూనియన్ ఆధ్వర్యంలో అంగడి బజార్ సీఎస్పీ రోడ్డు మీదుగా రైల్వే ట్రాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. రైల్వే అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూనియన్ రాష్ట్ర నాయకులు మల్లేష్, వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని రామన్ కాలనీ అంగడి బజార్ ఏరియాలోని రైల్వే ట్రాక్ పక్కన గల సులబ్ కాంప్లెక్స్‌లను రైల్వే అధికారులు కూల్చివేయడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై రైల్వే అధికారులను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ జాఫర్, గణేష్, అజయ్, శేఖర్, అప్పారావు, శివ, మహేశ్వరి, మీనా పాల్గొన్నారు.

'దళితులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం'

బెల్లంపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను పట్టించుకోవడం లేదని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి శివాజీ అన్నారు. శనివారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు కానున్న నేపథ్యంలో బీజేపీ నాయకులు ఏడాది పాటు దళిత వాడలను సందర్శించారన్నారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగం గురించి దళిత కుటుం బాలకు తెలిసే విధంగా దళిత వాడలను సందర్శించారన్నారు. కాంగ్రెస్ నాయకులకు అంబేద్కర్ ఆశయాల మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణదేవరాయలు, నాయకులు చిరంజీవి పాల్గొన్నారు.

విద్యార్థులుగా చేరి.. ఉపాధ్యాయులుగా ఎదిగి



- చదువుకున్న చోటే బోధన
- తీపి గుర్తులు నెమరేసుకుంటున్న ఉపాధ్యాయులు

కాసిపేట మండలం మల్కేపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో వారంతా ఒకప్పటి విద్యార్థులు. బడిలో తోటి విద్యార్థులతో ఆటలు ఆడుకున్నారు. అదే బడిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విన్నారు. కానీ అదే పాఠశాలలో తాము కూడా ఉపాధ్యాయుల స్థాయికి ఎదుగుతామని ఊహించలేదు. అప్పటి విద్యార్థులే ఇప్పుడు టీచర్లుగా మారి వారు చదివిన చోటే చదువు చెప్పే స్థాయికి ఎదిగారు. పిల్లలకు పాఠాలు బోధిస్తూనే చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

కాసిపేట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : చదువు నేర్చుకున్న బడిలోనే పాఠాలను బోధిస్తూ బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటున్నారు ఈ ఉపాధ్యాయులు. చిన్ననాడు ఆట పాటలతో అల్లరి చేశారు. బ్లాక్‌బోర్డుకు ఎదురుగా నేలపై కూర్చుని శ్రద్ధగా పాఠాలు విని నేడు అదే బోర్డుపై అక్షరాలు రాస్తూ విద్యార్థులకు విద్యా బు ద్ధులను నేర్పుతూ తీపి గుర్తులను నెమరువేసుకుంటున్నారు. కాసిపేట మండలం మల్కేపల్లి గిరిజన బాలు ర ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న ముగ్గురు పూర్వ విద్యార్థులు కాసిపేట మండలంలోని మల్కేపల్లికి చెం దిన కోట్నాక భీంరావు, సోమగూడెంకు చెందిన అజ్మీర నర్సింహా, తాటిగూడెంకు మడావి దిందర్‌షా ఉపాధ్యా యులుగా పనిచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. నల్లబల్ల చెక్క బోర్డు గుడ్డి దీపాల వెలుతురులో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని చదివిన వీరు నేడు స్కూల్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్నారు. చదువుకున్న బడిలో పాఠాలు బోధించే అవకాశం వచ్చినందుకు అ దృష్టంగా భావిస్తున్నారు. ఉన్నత చదువులు చదవడం తోపాటు కుటుంబాన్ని సామాజిక ఆర్థికంగా ఎంతో బలపడ్డామని పేర్కొంటున్నారు.

బడిలో ఉన్నంత సేపు బాల్యమే గుర్తుకు వస్తోంది

అజ్మీర నర్సింహా, స్కూల్ అసిస్టెంట్, మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల



బడిలో ఉన్నంత సేపు నాకు నా బాల్యమే గుర్తుకు వస్తుంది. అమ్మ నాన్న జన్మనిస్తే ఈ బడి నాకు జీవి తాన్ని ఇచ్చింది. మూడవ తరగతి నుంచి 10వ తరగతి వరకు మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుకున్నాను. ఎంఎస్సీ బీఈడీ చదివిన నాకు మొదటి సారి నిర్మల్ జిల్లా కడెం మండలం బూత్కురు పాఠశాలలో ఎస్జీటీగా ఉద్యోగంలో చేరాను. గత ఏడాది ఆగస్టులో మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలకు బదిలీపై వచ్చాను. నేను చదివిన బడికే ఉపాధ్యాయుడిగా రావడం ఎంతో ఆనందంగా ఉంది.

చదువుకున్న చోటే పదవీ విరమణ పొందాలని ఇక్కడకు వచ్చాను

కోట్నాక భీంరావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు, మల్కే పల్లి ఆశ్రమ పాఠశాల



మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో మా చదువులతోనే ప్రారంభమైంది. 1 నుంచి 7వ తరగతి వరకు మల్కేపల్లి ఆశ్రమపాఠశాలలో చదివి కాకతీయ యూనివర్సిటీలో డబుల్ ఎంఏ, ఇంగ్లీష్ లిటరేచర్ పూర్తి చేసాను. 1987లో ఎస్జీటీగా ఉద్యోగం వచ్చింది. కాసిపేట మండలంలోని గుండ్లపాడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా జాయిన్ అయ్యాను. 2012లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా మొగడ్‌దగడ్ పాఠశాలకు వెళ్లాను. 2024 ఆగస్టులో మల్కేపల్లికి బదిలీపై వచ్చాను. 2029లో నేను పదవీ విరమణ పొందనున్నారు. నేను చదువుకున్న చోటే పదవీ విరమణ పొందాలని నాలుగు పట్టణ స్కూళ్లలో అ వకాశం వచ్చినప్పటికీ గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకున్నాను. మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో బోధించడం నాకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుంది.

పాఠాలు చెప్పే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను

మడావి దిందర్‌షా, ఉపాధ్యాయుడు, మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల



నేను చదువుకున్న బడిలోనే గిరిజన విద్యార్థులకు చదువు చెప్పే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తు న్నాను. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నాకు మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల జీవితాన్నిచ్చింది. 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువుకు న్నాను. ఎంఏ బీఈడీ పూర్తి చేసిన నాకు 1993లో కాసి పేట మండలం రాంపూర్‌లో ఎస్జీటీగా ఉద్యోగం వచ్చింది. బదిలీపై 2024 ఆగస్టులో మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలకు వచ్చాను. నేను చదువుకున్న పాఠశాలలో పాఠాలు బోధించడం ఆనందంగా ఉంది.



మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

మున్నూరు కాపులు ముందుండాలి

కాసిపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మున్నూరు కాపులు రాజకీయ, ఆర్థిక రంగాల్లోముందుండాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం సంఘం కాసిపేట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన అక్కెపల్లి శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న, రౌతు సత్తయ్య, బాపు, అగ్గి సత్తయ్య, మడిపెల్లి తిరుపతి పాల్గొన్నారు.

ఎస్‌ఐ బాధ్యతలు స్వీకరణ

మందమర్రిరూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి మండలంలోని రామకృష్ణపూర్ రెండవ ఎస్ఐగా దుర్గం లలిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్‌ను, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డిని కలిసారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మందమర్రిరూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలోని తాకెర గ్రామపంచాయతీలో గ్రామసభ జరుగుతుండగా కొంత మంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై దాడి చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య, అధ్యక్షుడు రాజన్నలు ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

దుస్తులు పంపిణీ

కోటపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏదులబంధం ప్రాథమిక పాఠశాలలోని 64 మంది విద్యార్థులకు శనివారం శివకార్తికేయ జువెల్లర్స్ అధినేత రంగు వెంకటేశ్వర్ దుస్తులు పంపిణీ చేశారు. ఎంఈవో వెంకటేశ్వర్, సిర్సా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ దాసరి మొగిలి, పాఠశాల హెచ్ఎం కిష్టయ్య, సిబ్బంది కృపావతి, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ రిటర్నింగ్ అధికారిగా రాహుల్

బెల్లంపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఎన్నికల కమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ రిటర్నింగ్ అధికారి బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ గరవ్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా 2023, పార్లమెంట్ ఎన్నికలు 2024లో ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించి నందుకు ఆయనకు అవార్డు వచ్చింది. రాహుల్ ప్రస్తుతం భద్రాచలం ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహిస్తున్నారు.



అవార్డు అందుకుంటున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్



గందం ర్యాలీ నిర్వహిస్తున్న మత పెద్దలు

ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

చెన్నూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జామా మసీదు వద్ద రెండు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాలను శనివా రం రాత్రి ముస్లీం మత పెద్దలు ఘనంగా ప్రారంభించారు. మత సామరస్యానికి ప్రతీకంగా రెండు రోజుల పాటు జరిగే హజరత్ సయ్యద్ షాబాబ రహమతుల్లా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేం దుకుగాను ముస్లీం పెద్దలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాత్రి మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం పట్టణ పురవీధుల గుండా గందం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఐబీ ప్రాంతంలో ఉన్న దర్గా వద్దకు సాగింది. ఉత్సవాలకు మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉత్తమ తహసీల్దార్‌గా భోజన్న

కాసిపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నిక లను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు 92 శాతం పోలింగ్ నమోదు చేసి నందుకు కాసిపేట మండల తహసీల్దార్ భోజన్న ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. శనివారం ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ తహసీల్దార్‌కు అవార్డును అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను పలువురు అధికారులు అభినందించారు.



కలెక్టర్ కుమార్ దీపక్ నుంచి అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ భోజన్న



విద్యార్థులకు సామగ్రి అందిస్తున్న దాతలు

విద్యార్థులకు సామగ్రి వితరణ..

భీమిని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వీగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రవాస భారతీయుడు శ్రీని జూపల్లి బ్యాగులు, క్రీడా సామగ్రి, వాటర్ బాటిల్స్, సౌండ్ సిస్టంలను వితరణ చేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో బెస్ట్ రన్నర్స్ గ్రూపు ద్వారా విద్యార్థులకు రూ. 1,20,000 విలువ గల వస్తువులను అందజేశారు. ఉపాధ్యాయులు అనితాదేవి శ్రీనివాస్ రాజు దంపతుల చొరవ వల్ల విద్యార్థులకు మేలు చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమిని, నెన్నెల ఎంఈవోలు కృష్ణమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, కాసిపేట హెచ్ఎం సాంబమూర్తి, ఏఏపీసీ చైర్మన్ కళావతి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, ఆదిత్యగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

బెల్లంపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కారుకూరి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని చంద్రవెల్లి పంచాయతీలోని చింతలగూడెంలో డీఎం ఎఫ్‌టీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దామోద ర్‌గౌడ్, శ్రీనివాస్, గణేష్, రాజన్న, శంకర్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం బొక్కలగుట్టలోని గాంధారి మైసమ్మ సన్నిధానంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు ధర్మేందర్ హాజరై కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షురాలు రామోజీ సాంబలక్ష్మీ, రాజు, శ్రీనివాస్, సురేఖ, పద్మ, దేవి, పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

జన్నారం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సంచార జాతుల సంఘం నూతన కమిటీని మంచిర్యాలలోని నార్త్ ఇన్ హోటల్‌లో శనివారం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

గౌరవాధ్యక్షుడిగా తాళ్ల వేణు, అధ్యక్షులుగా మద్దివేని అర్జున్, ప్రధాన కార్యదర్శిగా సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రవికుమార్, కో శాధికారిగా క్రాంతికుమార్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, సాయికుమార్, ఉపకార్య దర్శిగా రాథోడ్ భాస్కర్‌లను ఎన్నుకున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ

చెన్నూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని దీన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి చంద్రకళ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమీషనర్ గోపీకృష్ణ, ఎంఈవో రాధాకృష్ణమూర్తి, పాల్గొన్నారు.

●జాతీయ ఓటరు దినోత్సవాన్ని పొక్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం సురేష్ పాల్గొన్నారు.

తాండూర్ : మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు, ప్రజలు, ఆటో డ్రైవర్ల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎంఈవో మల్లేశం, ఎంపీవో అనిల్ పాల్గొన్నారు.

జైపూర్: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్, పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో రంగవల్లులతో అవగాహన, ఓటరు ప్రతిజ్ఞ, ప్రశంస పత్రాలను అందించారు. తీగల్ పహడ్ జిల్లా ప



చెన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

రిషత్ పాఠశాల విద్యార్థులు ఓటరు డే అక్షర రూపంలో కూర్చున్న విధానం ఆకట్టుకుంది. అధికారులు, సిబ్బంది ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ చిట్యాల సతీష్, మేనేజర్ కరుణాకర్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి : జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం పట్టణంలో ఆర్డీవో హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ జెండాను ప్రదర్శిస్తూ విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

లక్సెట్టి పేట: ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించి బహుమతులను అందించారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

దండేపల్లి: దండేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి విద్యార్థులు, ఓటరు దినోత్సవ వేడుకల ను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ తహసీల్దార్ విజయ మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, కమలాకర్, నవీన్, ఏఎస్సై పసర్తి రాజేందర్, ఆర్ఐ భూమన్న, ప్రధానోపాధ్యాయుడు నరేందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఏపీవో వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఓటరు ప్రతిజ్ఞ చేశారు. మోడల్ స్కూల్, కళాశాలలో ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.

నెన్నెల: జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సబ్బ రమేష్, డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్, ఎంఆర్ఐ సులోచన, కాంగ్రెస్ నాయకులు హరీష్‌గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కాసి పేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ భోజన్న పాల్గొన్నారు.

భీమిని : మండల కేంద్రంలో ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్ బికర్ణ దాస్, డీటీ గోవర్ధన్, ఆర్ఐ వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ కొండయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: జాతీయ ఓటరు దినోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.





నస్పూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది..లక్సెట్టిపేటలో అధికారులు, విద్యార్థుల ర్యాలీ..బెల్లంపల్లిలో జాతీయజెండాతో విద్యార్థుల ర్యాలీ

'దళితులపై దాడి సరికాదు'

లక్సెట్టిపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రంగపేట దళిత రైతు ఆవునూరి రాజయ్యపై అదే గ్రామానికి చెందిన మిల్కూరి మల్లేష్ అనే వ్యక్తి తన అనుచరులతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేత్కర్ సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాస్ అన్నారు. శనివారం బాధితులతో కలిసి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బాధితుడు రాజయ్య రంగపేట శివారులోని తన పంట పొలాన్ని ట్రాక్టర్‌తో మల్లేష్ ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తన అనుచరులతో కలిసి దాడి చేశారన్నారు. స్థానిక ఎస్సై సతీష్‌ను వివరణ కోరగా బాధితుడిని స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేస్తామని తెలిపామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి మేదరి దవవరం, అంబేత్కర్ సంఘం ప్రధానకార్యదర్శి బై రం రవి, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి


కాసిపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కృషి చేయాలని కాసిపేట మెడకల్ ఆఫీసర్ కిరణ్ అన్నారు. శనివారం సోమగూడెంలో ఆరోగ్య కార్యక్రమాలపై కళాజాత బృందం సభ్యులు పాటల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, కళాజాత సిబ్బంది రమేష్, మాస్ మీడియా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగ్గురికి ఏఈలుగా ఉద్యోగం

నెన్నెల, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన ముగ్గురు పోటీ పరీక్షల్లో సత్తా చాటి ప్రభుత్వ కొలువులు సాధించారు. కుశ్నపల్లి గ్రామానికి చెందిన కామెర రవి, ఎనగంటి నరేష్ రెడ్డి, ఘన్‌పూర్ గ్రామానికి చెందిన సత్యంశెట్టి సౌమ్యలు అసిస్టెంట్ ఇంజనీర్లుగా ఉద్యోగం సాధించారు. బీటెక్ పూర్తి చేసిన ముగ్గురు గత సంవత్సరం పోటీ పరీక్ష రాయగా, శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితాల్లో కాళేశ్వరం జోన్‌లో ర్యాంకులు సాధించి ఇరిగేషన్ ఏఈలుగా ఎంపికయ్యారు. ఉద్యోగాలు సాధించినవారికి పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

30న దుకాణాల వేలం పాట

బెల్లంపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి సందర్భంగా కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతరలో దుకాణాల వేలం పాటను ఈ నెల 30న ఉదయం 11 గంటలకు దేవాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ అధికారి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో వాహనాల పార్కింగ్, కొబ్బరికాయలు, ప్రసాదం అమ్మకం, తైబజార్ కోసం వేలం పాటనిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనే ముందు రూ. 20 వేల డిపాజిట్ చెల్లించాలని సూచించారు.



బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని..

రిటర్నింగ్ అధికారి వాహనాన్ని అడ్డుకున్న బాధితులు

చెన్నూరు, జనవరి 25 (ఆంధ్ర జ్యోతి): గత ఎంపీ ఎన్నికల కు సంబంధించిన వీడియో ఫొటో గ్రాఫర్స్ ఎలక్ట్రిసిటీ, టెంటు హౌస్ బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని పేర్కొంటూ శనివారం ఎన్నికల రిట ర్నింగ్ అధికారి చంద్రకళ వాహనాన్ని బాధితులు అడ్డుకున్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనేందుకు రిటర్నింగ్ అధికారి చంద్రకళ చెన్నూరుకు వచ్చారు. ర్యాలీ అనంతరం తిరిగి ఆమె కారులో వెళ్తు న్న క్రమంలో బాధితులు నిమ్మల బాపు, మిర్జామసూద్‌బేగ్‌లు కారును అడ్డుకుని నిరసన తెలిపారు. అధికారుల ఆదేశాల ప్రకారం ఎంపీ ఎన్నికల సమయంలో ఎలక్ట్రిసిటీ, టెంటు హౌజ్, వీడియో, ఫొటో గ్రాఫర్లను ఏర్పాటు చేశారని, కానీ ఇప్పటివరకు అందుకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అక్కడే ఉన్న తహసీల్దార్ మల్లికార్జున్ బాధి తులతో కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. ఎన్నికల్లో వివిధ శాఖల్లో పనిచేసిన వారికి వచ్చిన బడ్జెట్ ప్రకారం డబ్బులు చెల్లించామని, మిగతా బడ్జెట్ రాగానే అందరి డబ్బులు చెల్లిస్తామని పేర్కొనడంతో వారు ఆందోళన విరమించారు.

బేడ బుడగ జంగాలను ఎస్సీ డీలో చేర్చాలి

జన్నారం, జనవరి 25 (ఆంధ్ర జ్యోతి): బేడ బుడగ జంగాలను ఎస్సీ డీ కేటగిరీలో చేర్చాలని బేడ బుడగ జంగాల నిర్మల్ జిల్లా అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని పొనకల్ గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో ఇటీవల మృతిచెందిన రాజు కుటుంబానికి రూ. 5 వేల నగదు, 50 కిలోల బియ్యం అందించారు.

అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కేటగిరీలో ఉన్న బేడ బుడగ జంగాలు విద్య పరంగా ఆర్థిక పరంగా కడు దయనీయ స్థితిలో ఉన్నారని తెలిపారు. ప్రభు త్వం ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు బేడ బుడగ జంగాలు అనుకూలం అని తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు గంగాధర్, మధు, రవి, గంగన్న, శంకర్, రాజన్న మల్లయ్య పాల్గొన్నారు.

పక్షుల సర్వే

జన్నారం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్‌లో గల తాళ్లపేట్, రాజిగూడ, మ్యాదరిపేట్, దమ్మన్నపేట్, దండేపల్లి, మామిడిపల్లి, మహ్మ దాబాద్, జన్నారం, కిష్టాపూర్, దొంగపల్లి, చింతగూడ, పైడిపెల్లి, నర్సింగాపూర్ బీట్‌లలో శనివారం పక్షుల సర్వే సర్వే నిర్వహించారు. ప్రతి బీట్‌లో మూడు కిలోమీటర్ల చొప్పున పక్షుల సర్వే నిర్వహించారు. ఎఫ్ఆర్‌వో సుష్మారావు, శ్రీనివాస్ , సిబ్బంది పాల్గొన్నారు..

ముగిసిన గ్రామ సభలు

- గడువు ముగిసేనాటికి 60వేల పైచిలుకు దరఖాస్తులు
- అర్జీల పరిశీలనలో నిమగ్నమైన అధికారులు
- నేటి నుంచి సంక్షేమ పథకాలు ప్రారంభం
- వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం రేవంత్
- మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా పథకాల అమలు



గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు, అధికారులు (ఫైల్)



తమకు అన్యాయం జరిగిందంటూ అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు (ఫైల్)

గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో వచ్చిన దరఖాస్తులు..

రేషన్ కార్డులు...	32,000
ఇందిరమ్మ ఇళ్లు..	21,879
రైతు భరోసా...	2,278
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...	10,500

మంచిర్యాల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజా పాలనలో భాగంగా వివిధ సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సభ లు శుక్రవారంతో ముగిశాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, ఇం దిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది. మొదటి విడుతగా మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా ఎంపిక చేసి, పథకాలు అమలు చేయనుండగా, ఫిబ్రవరి మొదటి వారం నుంచి పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలుకు సన్నాహాలు చేస్తోంది.

కొత్త దరఖాస్తులతో పథకాల అమలులో జాప్యం..

ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ నెల 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తొలుత జనవరిలో ప్రజాపాలన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వివిధ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అప్పుడు స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి జాబితాలో తప్పులు దొర్లాయని, తమ వివరాలు లేవని ప్రజలు ఆందోళనకు దిగారు. దీంతో జాబితాల్లో పేర్లులేని వారి నుంచి మళ్లీ దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రభు త్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ నెల 21 నుంచి 24 వరకు మూడు రోజులపాటు ప్రత్యేకంగా ప్రజా పాలన సభలు ఏర్పాటు చేసి మళ్లీ దరఖాస్తులు స్వీకరించారు. కొత్త దరఖాస్తులు పెద్ద మొత్తంలో రావడంతో వాటిని పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, తుది జాబితా విడుదల చేయాల్సి ఉంది. ఆ ప్రక్రియ పూర్తి చేసేందుకు సమయం పట్టే అవకాశం ఉండటం, కేవలం రెండు రోజులు వ్యవధి మాత్రమే ఉండటంతో పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో జాప్యం జరుగనుంది.

మండలానికో గ్రామం యూనిట్‌గా....

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారం భించనున్నారు. తొలుత ఏక మొత్తంలో కాకుండా మండలానికో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పథకాలను అమలు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ప్రజాపాలన సభల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రభుత్వం పైవిధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రతి మండలంలో..

(తరువాయి 7వ పేజీలో)

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్
30 ఏళ్లుగా వినియోగంలోకి రాని వైనం
పట్టించుకోని అధికారులు
6

విద్యార్థులుగా చేరి ఉపాధ్యాయులుగా ఎదిగి
చదవుకున్న చోటే బోధన
తీపి గుర్తులు నెమరేసుకుంటున్న ఉపాధ్యాయులు
7

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

- జాతీయజెండా ఆవిష్కరించనున్న కలెక్టర్
- బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వేడుకలు





వేడుకలకు ముస్తాబైన వేదిక, ఏర్పాటు చేసినస్టాళ్లు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 9.15 గంటల వరకు కలెక్టర్‌చే జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం స్వీకారం, 9.15 గంటల నుంచి 9.30 గంటల వరకు ప్రసంగం, 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు బాలబాలికల సంస్కృతిక విన్యాస కార్యక్రమాలు, 10.30 నుంచి 10.45 గంటల వరకు శకటాల ప్రదర్శన, 10.45 గంటల నుంచి 11.30 గంల వరకు ప్రశంసా పత్రాల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు. 11.30 గంటల నుంచి 12 గంటల వరకు స్టాల్స్ సందర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నస్పూర్‌లోనీ సమీకృత కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ముస్తాబవుతున్న ప్రభుత్వ కార్యాలయాలు

దండేపల్లి: నేడు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, కుల సంఘులు, పార్టీ నాయకులు జెండ పండుగ కోసం ముస్తాబు చేస్తున్నారు. మండలంలో శనివారం జెండా పండుగ కోసం ముస్తాబు పనుల్లో కార్యాలయ సిబ్బంది కార్యాలయాలను ముస్తాబు చేస్తూ పరిసరాలను శుభ్రం చేస్తారు. ఈ సందర్భంగా పలు కార్యాలయాలలో రంగురంగుల కాగితాలు, మామిడి తోరణాలు తయారు చేసి కార్యాలయం చుట్టు ఏర్పాటు చేస్తున్నారు.

అంబేద్కర్ రాజ్యాంగం వల్లే సంక్షేమ ఫలాలు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్



మంచిర్యాల ఎస్సీ హాస్టల్‌లో మాట్లాడుతున్న రఘునాథ్

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో నిర్వహించిన రాజ్యాంగ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను, రాజ్యాంగ విలువలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను అందరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, వెంకటేశ్వర్‌రావు, లచ్చన్న, రాజన్న, ప్రభాకర్, అశ్విన్, సతీష్‌రావు, దేవేందర్, వెంకన్న, దుర్గా ప్రసాద్, చిరంజీవి, శ్రీనివాస్, తరుణ్‌సింగ్, నరేందర్ పాల్గొన్నారు.

ఎంపికైన గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అందించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో భాగంగా ఎంపికైన గ్రామాల్లో ఈ నెల 26న లబ్దిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శనివారం హైద్రాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందజేసేందుకు ఒక మండలానికి ఒక గ్రామంచొప్పున ఎంపిక చేయాలన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

మంచిర్యాల క్రైం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రామగుండం పోలీసు కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా హెల్మెట్‌తో ప్రాణానికి భద్రత అని అవగాహనా కల్పిస్తూ మంచిర్యాల పట్టణంలో మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం మహిళకు, సీనియర్ సిటిజన్స్ మున్సిపల్ సిబ్బందికి 150హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదో ఒక రకంగా యాక్సిడెంట్‌కు గురై ద్విచక్ర వాహన దారులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇలా చని పోతున్న వారిలో ఎక్కువగా హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారే అని బైక్ నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తికి కూడా హెల్మెట్ ఉండాలని సూచిం చారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు సేఫ్టీ, రోడ్డు ప్రమాదాల నివారణపై స్కూల్స్ కళాశాల, ప్రజలకు, డ్రైవర్స్‌కు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయ టపడవచ్చన్నారు.



అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న సీపీ శ్రీనివాస్, పోలీసులు

హెల్మెట్ స్పాన్సర్ చేసిన ట్రస్మా అధ్యక్షుడు అజీజ్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు కొమ్ము దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, ఎండి ఉస్మాన్ పాషా రైసింగ్ సన్ పాఠశాల, ట్రస్మ మందమర్రి జనరల్ సెక్రటరీ లతశ్రీ, మంచిర్యాల కళాశాలల ప్రెసిడెంట్ రమ ణలను సీపీ శాలువతో సత్కరించి అభినందనలు, తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ఐపీఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ జాడి నరసింహులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్య నారాయణ, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యుల సహకారంతోనే అభివృద్ధి



పాలకవర్గంతో మున్సిపల్ కమీషనర్, సిబ్బంది

లక్షెట్టిపేట, జనవరి, 25 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లుగా లక్షెట్టిపేట మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయిన ఘనత మన పాలకులకు దక్కుతుందని కమిషనర్ కల్లెడ రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అన్నారు. లక్షెట్టిపేట మున్సిపల్ పాలకర్గ పదవీకాలం నేటితో ముగుస్తున్న నేపథ్యంలో శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పాలకర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

చెన్నూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ సుల్తాన్ అహ్మద్ జ్ఞాపకార్థం మంలంలోని లంబడిపల్లి గ్రామంలో శనివారం ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను అతని కుమారుడు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్మాయిల్ అహ్మద్ జుల్ఫికర్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 18 జట్లు పాల్గొంటున్నాయి. ఈ పోటీలు ఆదివారం ముగుస్తాయని విజేతలకు నగదు బహుమతి అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డు పీఈటీ రామయ్య, నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలి

బెల్లంపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రాణహిత తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని జల సాధన సంఘం రాష్ట్ర కన్వీనర్ నైనాల గోవర్ధన్ అన్నారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణహిత తుమ్మిడి హెట్టి ప్రాజెక్టుకు అప్పటి ప్రభుత్వం 2008లో శంకుస్థాపన చేసిందన్నారు. ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి వరకు 116 కిలోమీటర్ల ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 1700 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులను నిర్మించి వేల కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రాణహిత ప్రాజెక్టును నిర్మిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు లాల్‌కుమార్, చాంద్‌పాషా, మణిరాం సింగ్, తాళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటు హక్కు ఎంతో విలువైంది

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌కార్యాలయంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవో శ్రీఇనవాసరావు, డీఆర్‌డీవో కిషన్‌లో కలిసి పాల్గొన్నారు. వృద్ధులు, యువ ఓటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల మాక్ పోలింగ్

దండేపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలతోనే ప్రజాస్వామ్యం పరిరక్షించు బడుతుందని దండేపల్లి మండల తహసీల్దార్ సంధ్యరాణి, డిప్యూటి తహసీల్దార్ విజయ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పరిష్కరించుకోని శనివారం దండేపల్లి, వెల్గనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.